క్లుప్తంగా

గర్భిణులకు ఆహారం



పీహెచ్‌సీలో భోజనం చేస్తున్న గర్భిణులు

శంకరపట్నం: కేశవపట్నం పీహెచ్‌సీలో శుక్రవారం గర్భిణులకు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా భోజనం అందించారు. గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని సూచించారు.

ఈ–శ్రమ్ కార్డులతో అధిక ప్రయోజనాలు



కార్డులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్

చొప్పదండి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ–శ్రమ్ కార్డులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ అన్నారు. పట్టణంలోని ఎనిమిదో వార్డులోని కురుమ సంఘంలో శుక్రవారం ఈ– శ్రమ్ కార్డులను కార్మికులకు పంపిణీ చేశారు. ప్రమాద భీమా కింద రెండు లక్షలు, అంగవైకల్యం లక్ష రూపాయలు వర్తిస్తాయన్నారు. ఆయుష్మాన్ భారత్ ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాజన్నల ప్రణీత, బీజేపీ నాయకులు రాజన్నల రాజు, తదితరులు పాల్గొన్నారు.

తపాలా సేవలు, పథకాలపై అవగాహన కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

గంగాధర: తపాలాశాఖ అందిస్తున్న సేవలు, పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కరీనంగర్ డివిజన్ పోస్టల్ ఎస్పీ వై.వెంకటేశ్వర్లు సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలో శుక్రవారం గంగాధర, కొత్తపల్లి సబ్ పోస్టాఫీసుల పరిధిలోని గ్రామాల బ్రాంచ్ పోస్టుమాస్టర్లతో మహామేళ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడారు. ఈ నెల 20 నుంచి ఐదురోజుల పాటు తపాలా శాఖ ఆధ్వర్యంలో మహామేళ నిర్వహిస్తున్నామన్నారు. పోస్టాఫీసుల్లో పెంచిన వడ్డీ రేట్లు ప్రజలకు వివరించాలని, సుకన్యఖాతా, మంత్లీ ఇన్‌కమింగ్, టీడీ, ఆర్డీ, ఎస్బీ ఖాతాలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రతి ఇంటా ఏదో ఒక పోస్టల్ పథకం ఉండేలా చూడాలన్నారు. సమావేశంలో ఐపీవో చంద్రమోహన్, గంగాధర, కొత్తపల్లి ఎస్పీఎం ప్రవీణ్ కుమార్, చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'కు స్పందన



మహిళలకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

చిగురుమామిడి: మండలంలోని రామంచలో కంటి వెలుగు కార్యక్రమానికి స్పందన వచ్చింది. ఈనెల 14 నుంచి ప్రారంభమైన కార్యక్రమంలో ఇప్పటివరకు 1600 మందికి కంటి పరీక్షలు చేశామని మెడికల్ ఆఫీసర్ నిర్మల తెలిపారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మాధవితిరుపతి బాధితులందరికి కళ్లద్దాలు, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆప్తాలమిస్టు మధుమిత, డీఈవో రమాదేవి, హెచ్‌వీ హేమలత, ఏఎన్‌ఎంలు ధనలక్ష్మి, స్వాతి, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ సీఏ లు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

సైదాపూర్: బొమ్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బియ్యం అందజేశారు. మహబూబ్‌నగర్ జిల్లా వలస కూలీ కల్లెపు శివయ్య మండల కేంద్రంలో నివాసముంటూ అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి బీజేపీ నాయకుడు బొమ్మా శ్రీరాంచక్రవర్తి ఆదేశం మేరకు యాభై కిలోల బియ్యం ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు మునిగంటి సంతోష్., నెల్లి శ్రీనివాస్, మాడెపు రాహుల్ తదితరులు ఉన్నారు.

ఇళ్లముందే మురుగు

- విజృంభిస్తున్న దోమలు, భరించలేని దుర్గంధం
- సమస్యలు పరిష్కరించడంలో అధికారుల విఫలం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తొమ్మిది, పదోవార్డు ప్రజలు



అధ్వానంగా మురుగుకాలువ



ఇంటిముందు నిండిన ముగురునీటి గుంత

చొప్పదండి: పట్టణంలోని తొమ్మిది, పదో వార్డుల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని స్థానిక మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్, పురపాలక సంఘాలకు కూతవేటు దూరలో ఉన్న వార్డులు మౌలిక సదుపాయాలకు నోచుకోవడం లేదు. కనీస సౌకర్యాల కల్పనలో అధికారులు విఫలమవుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం మురుగు పారే అవకాశం లేక ఇళ్ల ఎదుటే గుంతలు నిర్మించుకుంటున్నారు. ఇంటి ఆవరణలో నిలిచిన మురుగునీటితో వ్యాధుల బారిన పడటంతోపాటు దుర్గంధం భరించలేకపపోతున్నారు. ధ్వంసమైన మురుగుకాలువలకు మరమ్మతులు చేయడంలో నిర్లక్షం తగదని, ఆయా వార్డులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులు సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని కోరుతున్నారు. రెండు వార్డుల పరిధిలోని ఎస్సీ కాలనీలలో దోమలు విజృంభించి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు, మురుగునీటితో పందుల సంచారం పెరిగిందని, తమను పట్టణ ప్రజలుగా గుర్తించాలని, సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన బాట పడుతామని హెచ్చరిస్తున్నారు.

ఇబ్బందులుపడుతున్నాం

రెండు వార్డుల్లో డ్రైనేజీలు సరిగా లేక ఎక్కడికక్కడ మురుగునీరు నిలుస్తోంది. వర్షాకాలంలో అనేక ఇబ్బందులుపడుతున్నాం. కాలనీలో అభివృద్ధి కార్యక్రమాలు లేక పోవడంతోపాటు మురుగుకాలవలను కూడా మరమ్మతు చేసే పరిస్థితి లేకుండా పోయింది.

– దీకొండ శంకరమ్మ, చొప్పదండి

పట్టించుకోవడంలేదు

ఎస్సీ కాలనీలో సమస్యల పరిష్కారంపై అధికారులు పట్టించుకోవడం లేదు. సంవత్సరాలుగా మురుగునీటి నిల్వలతో ఇబ్బంది పడుతున్నం. పందుల బెడద, దోమలు విజృంభనతో రోగాలపాలవుతున్నాం. అధికారులు వచ్చి చూస్తే మా బాధ తెలుస్తది.

– గజ్జల గంగవ్వ, చొప్పదండి

సాయిబాబా ఆలయానికి రూ. 51 వేల విరాళం



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

చొప్పదండి: మండల కేంద్రంలో నిర్మిస్తున్న సాయిబాబా ఆలయానికి పట్టణానికి చెందిన నిజానపురం మొండమ్మ, శంకర్ దంపతులు శుక్రవారం రూ. 51 వేల విరాళం ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డికి విరాళం అందించారు. మార్చి 9న విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దండె లింగయ్య, గుర్రం ఇంద్రసేనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయంలో పూజలు

మండలంలోని రాగంపేటలో వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిశాయి. శుక్రవారం సుదర్శన హోమం, చక్ర స్నానం, ఉత్సవ సమాప్తి నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవం తర్వాత గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. ఎంపీపీ చిలుక రవీందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. న్యాలకొండ వంశస్తులు ఉత్సవాలను నిర్వహించారు.

కాలువ నిర్మాణం చేపట్టాలని దీక్ష



మాదాపూర్‌లో ఉపకాలువ వద్ద నిరాహార దీక్ష చేస్తున్న బీజేపీ నాయకులు, రైతులు

గన్నేరువరం: డీ9 కాలువకు అనుసంధానంగా 1ఎల్ కాలువ నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీజేపీ మండల అధ్యక్షుడు నగునూరి శంకర్ ఆధ్వర్యంలో మాదాపూర్‌లో ఉపకాలువ వద్ద శుక్రవారం రైతులతో కలిసి నిరాహార దీక్ష చేపట్టారు. పార్టీ అసెంబ్లీ కన్వీనర్ జగన్‌రెడ్డి, ఇన్‌చార్జి వెంకట్‌రెడ్డి, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి పాల్గొని మాట్లాడారు. 1ఎల్ కాలువ నిర్మాణం చేపట్టకపోవడంతో దీని పరిధిలో పంటలకు సాగునీరు అందని పరిస్థితి నెలకొందని, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంతో రైతులు, మత్స్యకారులు నష్టపోతారని విమర్శించారు. కలెక్టర్‌తో పాటు అధికారులకు రైతులు వినతిపత్రాలు ఇచ్చినా ప్రయోజనం లేకుండాపోతోందన్నారు. సమస్యకు పరిష్కారం చూపుతామని తహసీల్దార్ బావ్‌సింగ్, ఎస్సై సురేందర్ హామీతో దీక్ష విరమించారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బండి తిరుపతి, వెంకటేష్, భాస్కర్, సురేందర్‌రెడ్డి, రాజశేఖర్, మురళీకృష్ణ, స్వామిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మహేశ్, రాజ్‌కుమార్, వినయ్, అంజి, రాజేందర్, రైతులు మల్లారెడ్డి, రాజి రెడ్డి, గణపతిరెడ్డి, చంద్రారెడ్డి, సురేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, నాగయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

అనాథ పిల్లలను ఆదుకోవాలి

బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఈటల

జమ్మికుంట: అనాథ పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. పట్టణంలో శుక్రవారం బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనాథ పిల్లల జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సమాజంలో ఎవరూ లేకుండా అనాథలైన వారికి విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలని, వారి పెళ్లికి కల్యాణలక్ష్మితోపాటు అదనంగా సాయం చేసే పథకం ఏర్పాటు చేయాలన్నారు. డబ్బులు ఉన్న ప్రతి ఒక్కరికి సేవ చేసే గుణం ఉండదని, మన సున్న వారే సాయం చేస్తారని, బాల వికాస సంస్థ మహిళ సభ్యులు డబ్బులు వేసుకొని ప్రతి సంవత్సరం అనాథ పిల్లల జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పిల్లలకు ధైర్యంతోపాటు స్ఫూర్తిని ఇచ్చే కార్యక్రమం అని, రాబోయే రోజుల్లో తల్లిదండ్రులుగా ప్రభుత్వమే ఆదుకునే రోజు వస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, కౌన్సిలర్ పాతకాల రమేష్, నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి, సామ్రాజ్యం, బాల వికాస సంస్థ కోఆర్డినేటర్ పబ్బు సులోచన, సంస్థ ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

హుజూరాబాద్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం బీసీ విద్యార్థి సంఘం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేశ్‌చారి, జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య, బీసీ విద్యార్థి సంఘం బాధ్యులు బోయిని ప్రశాంత్, బియ్యాని తిరుపతి, మోత్కూరి శ్రీనివాస్, పొన్నాల అనిల్ కుమార్, దొమ్మటి రాజమల్లు, మోటం వెంకటేశ్, గంట సంపత్, దాసరి రామ్మూర్తి తదితరులు ఉన్నారు.



అల్ఫోర్స్ స్కూల్‌లో శివరాత్రి వేడుకల్లో విద్యార్థులు



శ్రీప్రగతి పాఠశాలలో...



అక్షర పాఠశాలలో...

మహాశివరాత్రి వేడుకలు

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట అల్ఫోర్స్, అక్షర, శ్రీప్రగతి పాఠశాలల్లో ముందస్తు శివరాత్రి పర్వదినం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు శివరాత్రి విశిష్టతను తెలియజేసే నాటకం ప్రదర్శించగా అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్ సీఐ రమేశ్‌కు శుభాకాంక్షలు



మొక్క అందిస్తున్న ఎస్సై సుధాకర్

చిగురుమామిడి: తిమ్మాపూర్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన పి. రమేశ్‌ను శుక్రవారం చిగురుమామిడి ఎస్సై దాస సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పూలమొక్కతో శుభాకాంక్షలు తెలిపారు. నేరాలు తగ్గింపునకు, ప్రతి గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేయాలని సీఐ సూచించారని ఎస్సై తెలిపారు.

కరోనాతో మృతిచెందినవారి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం



చెక్కులు అందజేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్‌పర్సన్

హుజూరాబాద్: పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని కరోనాతో మృతి చెందినవారి కుటుంబ సభ్యులకు శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల 70 మందికి కౌన్సిలర్ దండ శోభ ఆధ్వర్యంలో కుటుంబానికి వెయ్యిరూపాయల చొప్పున ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు యాదగిరినాయక్, శివకుమార్, కొండల్ రెడ్డి, సదానందం, జీవిత నరేష్, రమాదేవి, సుశీల, ఉజ్మా నూరిన్ ఇమ్రాన్, మంజులకృష్ణ, ఉమామహేశ్వర్, ఉమాదేవి రమేష్, కిషన్, కేసిరెడ్డి లావణ్య, శ్రీనివాస్‌గౌడ్, రమేష్, రాజేంద్రప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ విజయకుమార్, సర్పంచ్ నిరోషకిరణ్,నాయకులు రమేష్‌గౌడ్, కుమారస్వామి, శ్రీనివాస్, చందా గాంధీ, పంజాల శ్రీధర్, ఫయాజ్, మధుకర్ తదితరులు ఉన్నారు.

బోర్‌వెల్, పైపులు పరికరాలు ధ్వంసం



శంకరపట్నం: మండలంలోని మెట్‌పల్లి సర్పంచ్ వంగల సరోజన వ్యవసాయ బావి మోటార్ పరికరాలు ఫ్యూజ్, పైపులు, విద్యుత్ వైర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. శుక్రవారం మోటార్ పెట్టేందుకు పొలం వద్దకు వెళ్లగా ధ్వంసమైనట్లు సర్పంచ్ కుటుంబ సభ్యులు గుర్తించారు. వెంటనే కేశవపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో ఇలాగే చేసినా ఊరుకున్నామని, వ్యయసాయబావి వద్దకు వెళ్లాలంటే భయంగా ఉందని, ఘటనకు పాల్పడినవారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు.

భూమి కోసం సెల్‌టవర్ ఎక్కిన రైతు



మానకొండూర్: తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన సుధాకర్‌రెడ్డి శుక్రవారం నేదునూర్‌లో సెల్ టవర్ ఎక్కాడు. తన భూమి వేరే వారి పేరు మీద ఉందని తనపేరు మీద చేయాలని పలు మార్లు అధికారులను కోరినా చేయడం లేదని మనస్తాపానికి గురై టవర్ ఎక్కాడు తహసీల్దార్ కనకయ్య విచారణ చేసి న్యాయం చేస్తానని రైతుకు నచ్చజెప్పడంతో కిందికి దిగాడు. సమస్యలుంటే కార్యాలయానికి వచ్చి పరిష్కరించుకోవాలని ఇటువంటి ఘటనలకు పాల్పడొద్దని తహసీల్దార్ తెలిపారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



మాట్లాడుతున్న లీడ్ జిల్లా మేనేజర్ ఆంజనేయులు

జమ్మికుంట: మండలంలోని శాయంపేట గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం బ్యాంక్ అకౌంట్స్ నిర్వహణపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కరీంనగర్ లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పొదుపు అకౌంట్స్ ఓపెనింగ్, ఇన్సూరెన్స్, ప్రధానమంత్రి సురక్షబీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, జీవనజ్యోతి, రూపేకార్డు, సుకన్య సమృద్ధి యోజన పథకాలపై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని వివరించారు. కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం జమ్మికుంట కౌన్సిలర్లు మణికాంత్, పవన్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి



శంకరపట్నం: మాట్లాడుతున్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

శంకరపట్నం: కేంద్రం నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాడ వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలో శుక్రవారం బీజేపీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. సీసీ రోడ్లు, ఎల్‌ఈడీ లైట్లు, రైతు వేదికలు, వైకుంఠధామాలు, కంపోస్టుషెడ్లు కేంద్రం నిధులతోనే నిర్మించారని, ఆయుష్మాన్‌భారత్ పథకంలో పేదలు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేసుకున్నారని, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే విద్య, వైద్యం ఉచితంగా అందిస్తామన్నారు. సమావేశంలో రాజిరెడ్డి, జైపాల్, సమ్మిరెడ్డి, వీరార్జున్, సంపత్‌రెడ్డి, శ్రీకాంత్, సారయ్య, సాగర్, నరేందర్, శివారెడ్డి, మహేందర్‌రెడ్డి, రవి, వీరయ్య, అరవింద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గోస–బీజేపీ భరోసా

సైదాపూర్: మండలంలోని ఎగ్లాస్‌పూర్‌లో బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు సందుపట్ల రవీందర్‌రెడ్డి అధ్యక్షతన ప్రజా గోస–బీజేపీ భరోసా కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలను శక్తి కేంద్రాల ద్వారా వివరించాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరాచారి సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు మల్లేశం, విజయ, సర్పంచ్ రవీందర్‌రెడ్డి, సమాచార హక్కు చట్టం కన్వీనర్ రాజిరెడ్డి, రమేష్, మల్లారెడ్డి, తిరుపతి పాల్గొన్నారు.

కొండాపూర్‌లో సీసీరోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ కొత్త వినీత, తదితరులు

చిగురుమామిడి: ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎంపీపీ కొత్త వినీత అన్నారు. శుక్రవారం మండలంలోని కొండాపూర్‌లో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ సిఫారసుతో మంజూరైన రూ.35 లక్షల నిధులతో సీసీరోడ్డు పనులనుప్రారంభించారు.మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు అంజయ్య, ప్యాక్స్‌చైర్మన్ వెంకటరమణారెడ్డి, ఎర్పంచ్ భవానిఅరుణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి రాంకీ, వార్డు సభ్యులు మణెమ్మ, కో ఆప్షన్ సభ్యులు లక్ష్మినారాయణ, మంజుల, సంపత్, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో శుక్రవారం సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. మహాత్మానగర్ గ్రామంలోని మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. గంగాధర మండలం మధురానగర్ చౌరస్తా సమీపంలో ఓ ఫంక్షన్ హాలులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సందర్శించి దాతలను అభినందించారు. రామడుగు మండలం వెలిచాల గ్రామ పరిధిలోని ప్రశాంత్ భవన్‌లో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కేక్ కట్ చేసి విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు.



విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్



రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్